

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన



అమ్మఒడి అయోమయం

- నేటికీ ఖాతాల్లో జమకాని నగదు - ఎదురుచూస్తున్న తల్లులు

అమ్మఒడి లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి 15 రోజులు దాటి నా ఖాతాల్లో నగదు జమ కాకపోవడమే దానికి కారణం. దీంతో లబ్ధిదారులైన తల్లులు అమ్మఒడి నగదు కోసం ఎదురుచూస్తున్నారు...



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అమ్మఒడి నాలుగో విడత లబ్ధి పంపిణీని గత నెల 28న కురుపాంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. బటన్ నొక్కిన వెంటనే ఖాతాల్లో నగదు జమవుతుందని ప్రభుత్వం చెబుతోంది. అదేరోజు జిల్లా విద్యాశాఖ అధికారులు 2.42 లక్షల మంది ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు చాలామంది తల్లుల ఖాతాల్లో నగదు జమ కాలేదు. వారంతా ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇదిలా ఉండగా అధికారులు స్పష్టంగా అర్హులెందరనేది పేర్లతోసహా వెల్లడించలేదు. అనర్హుల వివరాలను వెల్లడిస్తే.. లోటుపాట్లు సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు చెప్పడం లేదు. దీంతో తాము పథకానికి అర్హత సాధించామో, లేదో తెలియక చాలామంది సతమత మవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలులో భాగంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధికి అర్హులను ఆర్నెళ్లకోసారి సమీక్షిస్తుంది. తొలి దశలో అనర్హులైనవారు ఆరు నెలల తరువాత అర్హత సాధిస్తే ఆయా పథకాల లబ్ధి అందిస్తున్నారు. అమ్మఒడి విషయంలో మాత్రం ఈ నిబంధన వర్తించట్లేదు. గత మూడు విడతలు పరిశీలిస్తే మొదట జాబితాలో ఉన్నవారికి మాత్రమే లబ్ధి దక్కుతోంది. ఆరు నెలల తరువాత అర్హత నిరూపించుకున్నా డబ్బు అందని పరిస్థితి నెలకొంది. గతేడాది లబ్ధి పొందినవారిలో ఆరంచెల పరిశీలన దాటి ఎందరు అర్హులయ్యారో సంఖ్య మాత్రమే అధికారులు చెప్పారు. వారి వివరాలు మాత్రం ఇవ్వడం లేదు. అర్హులు, అనర్హుల జాబితాల ప్రదర్శనతోపాటు కొత్తగా వచ్చిన దరఖాస్తులపై స్పష్టత ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కొత్తగా అర్హులనుంచి దరఖాస్తులు స్వీకరించడం లేదు. దీంతో తల్లిదండ్రుల్లో గందరగోళం నెలకొంది.

సచివాలయాల్లో కానరాని జాబితా

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వంనుంచి లబ్దిదారులకు అందుతున్న ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి అర్హుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నారు. ఈ విడత అమ్మఒడికి సంబంధించిన జాబితా ఇప్పటివరకు ఏ సచివాలయంలోనూ బహిరంగపరచలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు వెళ్లి తమకు అమ్మఒడి అందలేదని, అసలు ఈకేవైసీకి వాలంటీరు రాలేదని ప్రధానోపాధ్యాయులను అడుగుతుంటే అమ్మఒడి లబ్ధిపై తమకు ఏ విధమైన సమాచారం లేదని, సచివాలయాలకు వెళ్లాలని చెబుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. తీరా అక్కడికి వెళ్లిచూస్తే నోటీసు బోర్డుల్లో అర్హుల జాబితా ప్రదర్శించడం లేదు. గతేడాది లబ్ధి పొందితే ఈ ఏడాది కూడా డబ్బులొస్తాయి.. కాస్త ఓపికపట్టండంటూ సచివాలయ ఉద్యోగులు అంటున్నారని, కనీసం జాబితాలో తమ పిల్లల పేరుందో, లేదో చెప్పడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విజయవనం అభివృద్ధికి డిజైన్ : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విజయవనం (పుల్లయ్య పార్కు) అభివృద్ధి కోసం ఆకర్షణీయంగా డిజైన్లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. కర్నూలు నగర శివారులో ఉన్న విజయవనం (పుల్లయ్య పార్కు)ను అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, డిఎఫ్ఒ శివ శంకర్ రెడ్డి, ఆర్కిటెక్ట్‌తో కలిసి ఆదివారం విజయ వనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి సూచనల మేరకు కర్నూలు నగర శివారులో ఉన్న విజయవనం అభివృద్ధికి రూ.10 కోట్లతో పర్యాటక ప్రదేశంగా అభివద్ధి చేయనున్నామని తెలిపారు. అందుకనుగుణంగా యోగా సెంటర్, యాంఫి థియేటర్‌ను అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసేందుకు డిజైన్లను రూపొందించాలని ఆర్కిటెక్ట్‌కు సూచించారు. అదే విధంగా హైదరాబాద్‌లో ఉన్న పాలపిట్ట సైక్లింగ్ పార్కు, బటర్ ఫ్లై గార్డెన్, మొఘల్ గార్డెన్ తరహాలో సైక్లింగ్ పాత్, వాకింగ్ పాత్ ఏర్పాటు చేయాలన్నారు. పార్కు సుందరీకరణ పనులు వేగంగా జరిగేందుకు గాను సొసైటీని ఏర్పాటు చేయాలని డిఎఫ్ఓను ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకులకు ఇబ్బంది కలగకుండా ఫుడ్ కోర్టు కూడా వనం బయటనే ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. అనంతరం వెంగన్నబావి సమీపంలో ఉన్న దేవాలయాన్ని కూడా పరిశీలించి ఆ ప్రాంతాన్ని కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్కిటెక్ట్ జి.శ్రీనివాస మూర్తి, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు వాసి ప్రకాష్‌కు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



కర్నూలు నగరంలోని రాయలసీమ క్రిస్టియన్ బిఇడి కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న ప్రకాష్ రాయలసీమ విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు.

ప్రముఖ సాహితీవేత్త కొలుకులూరి ఇనాక్ సాహిత్యం, సామాజిక చైతన్యం అనే అంశంపై పరిశోధన చేయడంతో ప్రకాష్‌కు పిహెచ్‌డి ప్రదానం చేస్తున్నట్లు రాయలసీమ విశ్వవిద్యాలయ రీసెర్చ్ స్టడీస్ డైరెక్టర్ ఆమోదముద్ర వేశారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అభినందనలు ప్రకాష్‌కు అభినందనలు తెలిపారు.

మహాపాదయాత్రను జయప్రదం చేయండి

నగరంలో సిపిఎం మూడోరోజు పాదయాత్ర

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరాభివృద్ధి , కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి ఈనెల 26నుండి31 వరకు నిర్వహించే మహాపాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం మూడోరోజు పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. బిర్లగడ్డ కాలనీ నుండి ప్రారంభమై గాయత్రి ఎస్టేట్, ఠాగూర్ నగర్, బి.క్యాంపు, అరోరానగర్, సిల్వర్‌జూబ్లీకాలేజ్ వరకు కొనసా గింది. ఈకార్యక్రమానికి సిపిఎం నగర నాయకులు సి.శేషాద్రి అధ్యక్షత వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు, సిపిఎం, నగరకార్యదర్శి వర్గసభ్యులు ఆర్.నరసింహులు, సిహెచ్. సాయిబాబా కె.సుధాకరప్పలు మాట్లాడారు. సిపిఎం ప్రజాసమస్యల పరిష్కారంకోసం పాదయాత్రను చేపట్టిందన్నారు. జిల్లా అన్ని రంగాల్లో వెనకబడిందని, జిల్లా అభివృద్ధి గురించి ప్రతిపక్ష టిడిపి, అధికార వైసిపి, బిజెపి , జనసేనపార్టీలు గడిచిన నాలుగేళ్లుగా ప్రజాసమస్యలను గాలికి వదిలేసి ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ప్రజలేదేవుళ్లంటూ మాయ మాటలు చెప్పి మన ముందుకు వస్తున్నారన్నారు. ఇలాంటి రాజకీయనాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈజిల్లాలో ప్రాజెక్టులు నిర్మిం చాలని, పరిశ్రమలు పెట్టాలని, తాగు, సాగునీరు ఇవ్వాలని, విద్యా, వైద్యం, పట్లశ్రద్ధపెట్టాలని, ఉపాధి అవకాశాలు కల్పించి వలసలను ఆపాలన్నారు. రాయలసీమ, ఉర్దూ యూనివర్సిటీల అభివృద్ధికి నిధులుకేటాయించాలని, కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.10వేలకోట్ల నిధులుకేటాయి ంచాలన్నారు. పెంచిన నిత్యవసరాలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, కరెంటు చార్జీలు, ఆర్టీసీచార్జీలు, ఇంటి పన్ను చెత్త పన్ను మొదలగు భారాలకు వ్యతిరేకంగా సిపిఎం పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమయ్యిందన్నారు. సిపిఎం నగర నాయకులు బి.రాధాకృష్ణ, ఎస్.మమ్మద్ రఫీ, శంకర్, హుస్సేన్‌బాష, రామకృష్ణ, భాస్కర్, సి.శ్రీనివాసులు, ఎస్.అజ్మత్, టి.రంగయ్య, శ్రీను, వి. సుధాకర్, మౌలాలి, బిర్లాగడ్డ హమాలీలు, వేర్‌హౌస్ హమాలీలు కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.



మాట్లాడుతున్న నగరకార్యదర్శి టి.రాముడు

బాలికల విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి

- బడి ఈడు పిల్లలు పాఠశాలలో నమోదుకు చర్యలు
- నాడు నేడు ద్వారా పాఠశాలలకు మౌలిక వసతులు
- మెరిట్ ఆధారంగా కెజిబివి ఉద్యోగాలు
- ప్రజాశక్తితో ఎస్ఎస్ఎ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్



ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

'బడి ఈడు పిల్లలందరిని పాఠశాలల్లో పేర్లు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నాడునేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. మెరిట్ ఆధారంగా కెజిబివి ఉద్యోగాల నియామకాలు చేపడుతున్నాం. జిల్లాలో బాలక విద్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం.' అని సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. వేణుగోపాల్ తెలిపారు. ప్రజాశక్తి ముఖాముఖిలో ఈ ఏడాది సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో అక్షరాస్యత శాతం పెంపునకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

వేణుగోపాల్: ఇటీవల జిల్లా కలెక్టర్ పశ్చిమ ప్రాంతంలో అక్షరాస్యత శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నాడు నేడు ద్వారా ప్రత్యేకంగా నిధులను మంజూరు చేశారు. ఈ ప్రాంతంలో బడి బయట ఉన్న పిల్లలందరిని గుర్తించి వారి పేర్లను పాఠశాలల్లో నమోదు చేస్తున్నాం.

నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి సదుపాయాలను కల్పించారు.?

వేణుగోపాల్: నాడు నేడు కార్యక్రమంలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులను ఖర్చు పెట్టాం. రూ.కోట్లలోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణాలు, టాయిలెట్స్, బెంచీలు, డెస్కు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా కాంపౌండ్ వాల్ నిర్మాణాలు వంటివి చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు ద్వారా అభివద్ధి చేస్తున్నాం. ఇంకా అవసరమైన పాఠశాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం.

కెజిబివి పాఠశాలలో ప్రవేశాలకు డిమాండ్ పెద్ద ఎత్తున పెరిగింది. వీటిలో ఎలాంటి విద్యాబోధన అందిస్తున్నారు?

వేణుగోపాల్: అమ్మాయిల్లో అక్షరాస్యత శాతం పెంచేందుకే ఈ పాఠశాలలను నెలకొలిపాం. బాలికల విద్య అభివృద్ధికి ఈ పాఠశాలలు ఎంతో తోడ్పడుతున్నాయి. ఇటీవల కాలంలో ఈ పాఠశాలల్లో ప్రవేశాలకు డిమాండ్ పెరిగింది. రెసిడెన్షియల్ సౌకర్యం. చక్కటి విద్యాబోధన అందిస్తున్నాం. ఈ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందించడమే లక్ష్యంగా పెట్టుకొని ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాం. ఈ పాఠశాలలో అడ్మిషన్ సీట్లను పెంచాలని ఉన్నతాధికారులకు కూడా నివేదించాం.

ఇటీవల నిర్వహించిన కెజిబివి నియామకాలలో మెరిట్ ఆధారంగా చేపట్టినట్లు చెబుతున్నారు. నిజమేనా?.

వేణుగోపాల్: కెజిబివి పాఠశాలల్లో ఇటీవల చేపట్టిన నియామకాల్లో పూర్తిస్థాయి మెరిట్ ఆధారంగానే చేపట్టాం. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కెజిబివి పోస్టుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాం. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి స్థాయిలో మెరిట్ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఉద్యోగావకాశాలు కల్పించాం. మిగిలిన పోస్టులకు కూడా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం



సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు : ఎస్ఎఫ్ఐ

సిటీ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి అబ్దుల్లా

సంక్షేమ హాస్టళ్లలోని సమస్యల పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ కర్నూలు సిటీ జనరల్ బాడీ సమావేశం కెకె భవన్లో నిర్వహించారు. సిటీ అధ్యక్షులు అమర్ అధ్యక్షత వహించారు. అబ్దుల్లా, సిటీ కార్యదర్శి సాయి ఉదయ్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అద్దె భవనాల్లో కొనసాగించడం వల్ల మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్లు, తదితర సమస్యలున్నాయన్నారు. సొంత భవనాలు నిర్మించాలని,కాస్మెటిక్, ఇతర చార్జీలు ధరలకు అనుగుణంగా పెంచాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి. విద్యాసంస్థలను వ్యాపార సంస్థలుగా మారుస్తున్నా అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

నూతన కమిటీ ఎన్నిక: నగర అధ్యక్ష కార్యదర్శులుగా అమర్‌బాబు, సాయి ఉదయ్ , ఉపాధ్యక్షులుగా నరసింహ , అబూబకర్ , భాస్కర్ , సహాయ కార్యదర్శులుగా రాజ్ , అప్ప , మల్లేష్, కమిటీ సభ్యులుగా తేజ , వీరేష్ అమీర్ ,చంద్రశేఖర్, ఆర్యన్, భరత్ , మధుసూదన్, హరి, ప్రకాష్ యోగి ,విజయ్ , మహీంద్రా నాయక్ , రెహమాన్ లను ఎన్నుకున్నారు.

మిషన్ రాయలసీమ వాల్ పోస్టర్ల విడుదల

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



పోస్టర్‌ను విడుదల చేస్తున్న గౌరు చరిత

కల్లూరు అర్బన్ మాధవి నగర్‌లోని టిడిపి కార్యాలయంలో మిషన్ రాయలసీమ వాల్ పోస్టర్లను ఆ పార్టీ పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తలపెట్టిన మిషన్ రాయలసీమ పోస్టర్లను రాష్ట్ర తెలుగు యూత్ అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు ఆదేశాల మేరకు పాణ్యం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు జవ్వాజి గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి సీమను అభివృద్ధి బాట పట్టించేందుకు ఐదేళ్లలో రాయలసీమ ప్రాంతానికి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. ఈ సందర్భంగా మిషన్ రాయలసీమ భవిష్యత్తుకు భరోసా అని నారా లోకేష్ కడపలో జరిగిన రాయలసీమ డిక్లరేషన్‌ను వివరించారని అన్నారు. యువతతో పాటు రాయలసీమ ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాల వారికి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధి గురించి వివరించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర తెలుగు యువత సభ్యులు ప్రభాకర్ యాదవ్, నంద్యాల పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి కేతూరు మధు, లీగల్ సెల్ సభ్యులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కళాకారుడికి రిటైర్మెంటు లేదు

పూర్వ కలెక్టర్ బలరామయ్య

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

ప్రభుత్వ ఉద్యోగికి వృత్తి జీవితంలో రిటైర్మెంట్ ఉంటుందేమో కాని కళాకారుడికి ఊపిరున్నంతవరకు రిటైర్మెంట్ ఉండదని కర్నూలు జిల్లా పూర్వకలెక్టర్, ప్రముఖకళాకారుడు బలరామయ్య అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని లలితకళాసమితిలో ఎపిఇడబ్ల్యుఐడిసి కడపలో సీనియర్ అసిస్టెంట్ గా 30 ఏళ్ళు విధులు నిర్వర్తించిన కళాకారుడు సంగా ఆంజనేయులు పదవీ విరమణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పత్తి ఓబులయ్య సభాధ్యక్షతన జరిగిన ఈ సభలో కళాకారుడుగా ఆయన చేసిన సేవలను కొనియాడి ఘనంగా సత్కరించారు. సభకు ముందు కరీముల్లా బృందం చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సభలో కళాకారులు మహమ్మద్ మియా, క్రిష్టఫర్ , రాజారత్నం, ఇనాయతుల్లా, అంకయ్య, లక్ష్మికాంతరావు, యాగంటీశ్వరప్ప తదితరులు ప్రసంగించారు. సంగా ఆంజనేయులు కళా ప్రదర్శన చేసి అలరించారు.



మాట్లాడుతున్న కర్నూలు పూర్వ కలెక్టర్ బలరామయ్య



దళితుల పక్షపాతి సీఎం జగన్

డిసిఎంఎస్ చైర్పర్సన్ సిహెచ్.శిరోమణి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

భూమి లేని దళితులకు స్థలం పంపిణీ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైన దని, దళితుల పక్షపాతిగా మరోమారు రుజువు చేసుకున్నారని కర్నూలు డిసిఎంఎస్ చైర్పర్సన్ సిహెచ్.శిరోమణి అన్నారు. ఆమె మాట్లాడుతూ అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కు కల్పిస్తూ కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయంతో దళితుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. గతంలో చంద్రబాబు మాయమాటలు చెప్పి మోసం చేశారని, రాబోయే ఎన్నికల్లో టిడిపిని నమ్మే పరిస్థితుల్లో దళితులు లేరని స్పష్టం చేశారు. వాలంటీర్ల వ్యవస్థపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు అమానుషమన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కర్నూలు నగర ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. హాఫిజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు నియోజకవర్గ పరిధిలోని, 12వ వార్డులోని 29వ సచివాలయం పరిధిలో సాయంత్రం వడ్డే గేరిలో, కెవిఆర్ గార్డెన్స్ లోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. కాలనీలోని ప్రతి గడపకు వెళ్లి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను ప్రజలు వివరించారు. వెంటనే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించారు. టిడిపి నాయకులకు ప్రజా సమస్యలు పట్టవని కేవలం రాజకీయం మాత్రమే కావాలన్నారు. ప్రజలకున్న సమస్యలను పరిష్కరించ డానికిఈ కార్యక్రమం చేపడు తున్నామని చెప్పారు. 12వ వార్డ్ నాయకులు నవీన్, కో-ఆప్షన్ మెంబెర్ నయీమ్ పాషా, చాట్ల మేరి, హనీఫ్, షేక్‌షా, శ్రీను, కన్వీనర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రోహిత్‌ను అభినందిస్తున్న నగరూరు శమంతకమణి

యువత క్రీడల్లో రాణించాలి : శమంతకమణి

ప్రజాశక్తి -కర్నూలు కస్పోర్ట్స్

సెయింట్ జోసెఫ్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆవుల రోహిత్ తైక్వాండో క్రీడల్లో సాధన చేసి ఏడేళ్లలో బ్లాక్ బెల్ట్ , కొరియాసర్టిఫికెట్లు సాధించారు. ఈ సందర్భంగా నగరూరు సుబ్రహ్మణ్యం ట్రస్ట్ అధ్యక్షురాలు ఎన్.శమంతకమణి స్వగృహంలో ఆ విద్యార్థిని అభినందించారు. ఆమె మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిం చాలన్నారు. ఏడేళ్ల పట్టుదలతో సాధన చేసి కొరియా జాతీయస్థాయి సర్టిఫికెట్లు సాధించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఆవుల రోహిత్‌ను ప్రత్యేకంగా అభినందించి ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఎల్‌టి. చంద్రమౌళి . కర్నూలు జిల్లా జాయింట్ సెక్రెటరీ టి.వెంకటేశ్వర్లు, సీనియర్ శిక్షకులు జి. ఊర్మిళ, చంద్రిక, శివ, మల్కారి రవి పాల్గొన్నారు.



రీ సర్వేను పరిశీలిస్తున్న తహశీల్దార్ శేషఫణి

రీ సర్వేను పకడ్బందీగా చేయాలి : తహశీల్దార్

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలో భూహక్కు, శాశ్వత హక్కులో భాగంగా రీ సర్వేను పక్కందీగా చేపట్టాలని తహసీల్దార్ శేషఫణి సూచించారు. ఆదివారం పోలకల్, బురాన్ దొడ్డి రెవిన్యూ భూములలో ఆర్ఐ కృష్ణమూర్తి అధ్యక్షతన విఆర్ఒలు, సర్వేయర్లు చేపట్టిన సర్వేలను తహసీల్దార్ పర్యవేక్షించారు. ఇక్కడే రైతులకు సమస్యలు తలెత్తకుండా రీ సర్వే చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు.

200 లీటర్ల నాటుసారా ధ్వంసం

ప్రజాశక్తి - మంత్రాలయం



మండల పరిధిలోని పరమాన్ దొడ్డి తండా గ్రామంలో నాటుసారా స్థావరాలపై డిఎస్పి సీతారామయ్య ఆధ్వర్యంలో దాడులు చేసి 200 లీటర్లను ధ్వంసం చేశారు. ఆదివారం ఆయన తన సిబ్బందితో గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. అంతకు ముందు నాటు సారా స్థావరాల పైన దాడులు చేసి సుమారు 200 లీటర్ల నాటుసారాతో పాటు సుమారు 20 లిటర్స్ నాటు సారా అమ్ముతున్న సుగాలీ నాగరాజు నాయక్, సుగాలీ జయరామ్ నాయక్, సుగాలి లక్ష్మి, సుగాలి నీలమ్మలను, 22 కర్ణాటక రాష్ట్రం 90 ఎంయల్ ఒరిజనల్ ఛాయిస్ విస్కీ టెట్రా పాకెట్స్‌ను అమ్ముతున్న సుగాలి సావిత్రిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలో సరైన రికార్డులు లేని 8 వాహనాలను సీజ్ చేశారు. ఈ దాడుల్లో మంత్రాలయం సిఐ శ్రీనివాసులు, ఏమ్మిగనూర్ టౌన్ సిఐ మధుసూదన్, ఏమ్మిగనూర్ రూరల్ సిఐ మోహన్ రెడ్డి, కొసిగి సర్కిల్ సిఐ ఎర్రిషవలి, నందవరం ఎస్ఐ తిమ్మయ్య, కౌతాలం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, మంత్రాలయం ఎస్ఐ వేణు గోపాల్, ఏమ్మిగనూర్ టౌన్ ఎస్ఐ మస్తాన్ వలీ, మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పాలకుర్తి తిక్కారెడ్డి, టిడిపి నేతలు

అధికారంలోకి వస్తే

రాయలసీమ డిక్లరేషన్ అమలు చేస్తాం

- నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంతో పాటు రాయలసీమ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాపురం సుధీర్ రెడ్డి అధ్యక్షతన మిషన్ రాయలసీమ ప్రణాళిక కరపత్రాలను ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంతో పాటు రాయలసీమ అభివృద్ధి, యువతకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందన్నారు. రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందాలన్న, రాయలసీమ ప్రాంతంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రావాలన్న చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. యువగళం పాదయాత్రలో యువనేత ప్రకటించిన మిషన్ రాయలసీమ డిక్లరేషన్‌ను కచ్చితంగా అమలు చేసి యువతకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ రాయలసీమ ప్రకటించిన డిక్లరేషన్‌ను యువతకు చేయబోయే పథకాలు యువతకు తెలియజేసి రానున్న ఎన్నికలలో మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి,నీలకంఠ రెడ్డి, షఫీ,చిన్న,బసవరాజు,నీలకంఠ, చిదానంద, క్రిష్ణ,నాగేష్,శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



18న డిఎంహెచ్ఓ కార్యాలయ ముట్టడి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఈనెల 18న చలో డిఎంహెచ్ ఓ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బి శివలక్ష్మి కోరారు. ఆదివారం ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పని భారాన్ని తగ్గించాలని, నాణ్యమైన సెల్ ఫోన్ లను అందించాలని, 4జి సిమ్ములను ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవ్లను వెంటనే అమలు చేయాలని , ఆన్లైన్ వర్క్ నుండి విముక్తి కల్పించాలని, పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ను కల్పించాలని, ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించి రాదని, అధికారుల వేధింపులు బెదిరింపులు ఆపాలని, పి హెచ్ సి కేంద్రాలకు పిలిచిన ప్రతిసారి టి ఏ , డి ఎ ను చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై నిర్వహించు డిఎంహెచ్ఓ ముట్టడికి ప్రతి ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికి..

మహా పాదయాత్రకు సంపూర్ణ మద్దతు

- సాగు నీటి వనరులను విస్మరించిన పాలకులు

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

జిల్లా సమగ్ర అభివృద్ధికై ఈనెల 26 నుండి 31వ తేదీ వరకు నిర్వహించు మహా పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎన్జీవో హోం నందు సిపిఎం డివిజన్ కార్యదర్శి హనుమంతు అధ్యక్షతన జిల్లా సమగ్ర అభివృద్ధికై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వక్తలుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు, సిపిఎం జిల్లా నాయకులు సి గోవిందు, సిపిఐ తాలూకా నాయకులు పంపన్న గౌడ్, తెలుగుదేశం నాయకులు కదిరి కోట ఆదెన్న, మాజీ జిల్లా వోక్స్ బోర్డ్ డైరెక్టర్ జి అల్తాఫ్, ఆత్మ మాజీ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ప్రసాద్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు హనీఫ్, కాంగ్రెస్ నాయకులు మురళి కాజా, ఎం ఎల్ నాయకులు సంజీవ్, మాల మహానాడు నాయకులు నరసన్న, పిడిఎస్‌యు నాయకులు తిరుమలేష్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యల్లప్ప, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు రెహ్మాన్ పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా విభజన తర్వాత ప్రాజెక్టులు, పరిశ్రమలు, సాగునీటి వనరులు నంద్యాల జిల్లా వైపు వెళ్లగా కర్నూలు జిల్లా నిర్జీవంగా మారిందని అన్నారు. కర్నూలు జిల్లాకు సాగునీటి వనరైన తుంగభద్ర దిగు కాలువ నానాటికి ఆయకట్టు దిగజారిపో తోందన్నారు. ఒకప్పుడు కర్నూలు వరకు సాగు అవుతుండగా ప్రస్తుతం తుంగభద్రా దిగువ కాల్వ జిల్లాలో సాగునీటి వనరు నుండి తాగునీటి వనరుగా మారింద న్నారు. తుంగభద్ర దిగు కాలువ మన జిల్లాకు రావాల్సిన వాటాను రాబట్టుకోవాల్సిన అవశ్య కత ఉందన్నారు. గత సంవత్సరం వేల క్యూసెక్కుల నీరు తుంగభద్రా నది నుండి కృష్ణా నదిలో కలిసి సముద్రంలో వృధాగా కలిసిపోయాయన్నారు. పశ్చిమ ప్రాంతం నిత్యము కరువు కాటకాలతో కొట్టుమిట్టాడు తున్నా.. తుంగభద్ర జలాలను ఉపయోగిం చుకునేందుకు పాలకులు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఆలూరు వద్ద వేదావతి ప్రాజెక్టు ఈ నాలుగు సంవత్సరాల కాలంలో నిధులు ఎందుకు కేటాయించలేదు అని పేర్కొన్నారు. రైతులు ఆత్మహత్యలు పాలవుతున్న పాలకులకు పట్టడం లేదని అన్నారు. బనవాసి వద్ద టెక్స్టైల్ పార్క్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. లెదర్ సొసైటీని ఏర్పాటు చేయాలని, స్పిన్నింగ్ మిల్లును తెరిపించాలని, చేనేతల సమస్యలు పరిష్కరించాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అబ్దుల్లా, లక్ష్మీ నరసయ్య ఆటో యూనియన్ నాయకులు రాజు, సిఐటి యు నాయకులు బి రాముడు, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, డివైఎఫ్ఐ నాయకులు సురేష్ అజిత్ చేనేత సంఘం నాయకుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

పశ్చిమ ప్రాంతం పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలి

- సిపిఎం జిల్లా నాయకులు సి గోవిందు



సాగు, తాగునీరు లేక ప్రజలు అల్లాడి పోతున్న జిల్లా పశ్చిమ ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలి. ప్రత్యేక అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలి.

ఎల్ఎల్‌సి ఆయకట్టు నీటిని సాధించాలి

- సిపిఐ ఎంఎల్ నాయకులు హనీఫ్



తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టుకు మన జిల్లాకు రావాల్సిన వాటాను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు విస్మరించారు. ఈ ప్రాంత సాగునీటి వనరైన ఎల్ఎల్‌సి పూర్తి నీటిని తుంగభద్ర ప్రాజెక్టు బోర్డు నుండి తీసుకురావాలి.

ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం పూర్తి చేయాలి

- టిడిపి నాయకులు కదిరి కోట ఆదెన్న



ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం యుద్ధ ప్రతి ప్రతిపాదికన నిర్మాణం పూర్తి చేస్తే కోసిగి నుండి కర్నూలు వరకు 40 వేల ఎకరాలకు సాగునీరు, అందించవచ్చు. వైసిపి ప్రభుత్వానికి జిల్లాపై ఏమాత్రం ప్రేమ లేదు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ..జె.యల్లప్ప



ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీని అమలు చేయాలి. వైసిపి ఎన్నికల ముందు కర్నూలు జిల్లాకు ఇచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయలేదు.

చేనేతలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

- మురళి,కాంగ్రెస్ నాయకులు



చేనేతల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటా యించాలి. చేనేతలకు పుట్టినిల్లుగా ఉన్న ఎమ్మిగనూరు ప్రాంతం నానాటికి దిగజారిపోతోంది. చేనేతలకు ముడి సరుకును సబ్సిడీపై అందించి, వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

పశ్చిమ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలి

- ప్రసాద్



జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన పశ్చిమ ప్రాంత రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. పంట వస్తే గిట్టుబాటు ధర ఉండదని, ధర ఉంటే పంట రాని దుస్థితిలో రైతులు నెలకొని ఉన్నారు. ఆస్పరి, ఆలూరు లాంటి చోట టమోటా రైతుల కోసం టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. పత్తి రైతుల కోసం స్పిన్నింగ్ మిల్లును పునరుద్ధరించాలి.

పడకేసిన పారిశుధ్యం

ప్రజాశక్తి -హోళగుంద

మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా.. నిల్వ ఉన్న నీరు, సక్రమంగా తీయని కాలువలతో అపరిశుభ్రతే దర్శనమిస్తోంది. గ్రామాల్లో పారిశుధ్యం పడకేయడంతో దోమలు, ఈగలు సంచరిస్తున్నాయి. దీంతో రోగాల బారిన పడుతున్నామని మండల ప్రజలు పేర్కొంటున్నారు. అనేక గ్రామాల్లో ఎక్కడ కూర్చున్నా.. నిల్చున్నా దువాసన వెదజల్లుతోంది. దీనికి తోడు పందులు సంచరిస్తూ.. మూత్ర, మూల విసర్జనలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం గతంలో కొంతమందికి మరుగుదొడ్లు వినియోగించుకునేలా అధికారులు అవగాహన కల్పించడం లేదు. పంచాయతీలలో నిధులు లేవు అన్న సాకుతో పంచాయతీ కార్యదర్శులు వచ్చామా పోయే మా అన్న చందగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులు బకాయిలు దుర్వినియోగం అవుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత నెల రోజులుగా ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో పుట్టగొడుగుల్లా దోమలు పుట్టుకొచ్చి సంచరిస్తూ అనారోగ్యాల పాలు చేస్తున్నాయని, డెంగ్యూ, మలేరియా తదితర రోగాల బారిన పడి రోజు సంపాదించిన కూలీ డబ్బులు సైతం ప్రైవేట్ హాస్పిటల్ లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు మండిపడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల బహిరంగ ప్రదేశాల్లో కుంటల్లో నీరు కలుషితం అవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పందులు గ్రామాల్లో సంచారించకుండా.. సీజనల్ వ్యాధుల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



మురుగు నిలిచిన దృశ్యం

నిధుల కొరతతో సమస్యలు : ఎంపిడిఒ

మండల అభివృద్ధి అధికారిని వై రాధను ప్రజాశక్తి వివరణ కోరగా.. ఎంపిడిఒ మాట్లాడుతూ నిధుల కొరత వల్ల పూర్తిస్థాయిలో డ్రైనేజీలతో పాటు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టలేకపోతున్నాము. చెత్తాచెదరం వంటి సమస్యలను సిబ్బందితో మాట్లాడి తగు చర్య తీసుకుంటామని తెలిపారు.

విఆర్ఎల సమస్యల పరిష్కారం కోసం దీక్షలు

ప్రజాశక్తి - కౌతాళం

ఈ నెల 20, 21 తేదీలలో కౌతాళం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సామూహిక దీక్షలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి ఈరన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య కోరారు. ఆదివారం జనరల్ బాడీ సమావేశం నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు. విఆర్ఎలకు వన్ టైం సెటిల్మెంట్ కింద 60 సంవత్సరాల దాటిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, వీఆర్వోలకు ప్రమోషన్, వీఆర్ఏల పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమ కార్యచరణ కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరుగుతు ందన్నారు. సమావేశంలో గ్రామ సేవకుల అధ్యక్ష, కార్యదర్శులు మారెప్ప, నాగరాజు, ప్రహల్లాద, తయాన్న, చెన్నప్ప, ఉరుకుంద, ఈరన్న,మూకన్నా, బసన్న ,అయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

విఒఎలకు ఉద్యోగభద్రత కల్పించాలి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ వైకెపి వివోఏ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి బసవరాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఎమ్మిగనూరు మండలం ఏపీ వైకేపీ వివోఎల యూనియన్ సమావేశం ఉపాధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా సి. బసవరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మహిళల గడప వద్దకు చేర్చుటలో వివోఏల కీలక పాత్ర పోషిస్తు న్నారని అన్నారు. వివోఎలకు ఉద్యోగ భద్రత కల్పించి, ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ఎం పద్మావతి, జిల్లా సలహాదారు రామలింగప్ప, గౌరావాధ్యక్షులు మద్దిలేటి, జిల్లా ఉపాధ్యక్షులు రవి కుమార్, సహాయ కార్యదర్శి భాస్కరనాయుడు, ఈసీ మెంబెర్ మిన్నెల్లా పాల్గొన్నారు

నూతన కమిటీ ఎన్నిక

సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా తిక్కన్న, కార్యదర్శిగా ఎస్. నరసిహ ములు, కోశాధికారిగా విజయలక్ష్మి, ఉపా ధ్యక్షులుగా రాముడు, ఉప కార్యదర్శి మోహన్‌లు ఎన్నికయ్యారు. మండల గౌరవా ధ్యక్షులుగా రామలింగప్ప, ఊరుకుంద సలహాదారు లుగా పెద్దయ్య, దశరాత రెడ్డిలను ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న యూనియన్ జిల్లా అధ్యక్షులు సి బసవరాజు

పురందేశ్వరిని కలిసిన ప్రకాష్ జైన్

ప్రజాశక్తి - ఆదోని

బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షురాలుగా నియమితులైన దగ్గుబాటి పురందేశ్వరిని మాజీ ఎమ్మెల్యే, ఆదోని అసెంబ్లీ కన్వీనర్ ప్రకాష్ జైన్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూ ర్వకంగా కలిసినట్లు జిల్లా అధ్యక్షులు రామస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారని పేర్కొన్నారు.



పురందరేశ్వరుని కలిసిన ప్రకాష్ జైన్



మాట్లాడుతున్న టిడిపి నాయకులు తిక్కన్న

పార్టీ బలోపేతానికే పర్యటన : టిడిపి

ప్రజాశక్తి - ఆదోని

వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు గ్రామాల్లో పర్యటన చేస్తున్నామని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మదిరే భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, ముస్లిం మైనార్టీ నాయకుడు సౌది రావుఫ్ తెలిపారు. ఆదివారం ధనాపురం నాయకులు మాజీ జెడ్పిటిసి చైర్మన్ తిక్కన్న, శేకన్న, నారాయణపురం మాజీ ఎంపిటిసి శేఖర్, చాగి రామన్న గౌడులను కలిసి పార్టీ బలోపేతాను తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడం కోసం పనిచేస్తామ న్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవ్వరిని ప్రకటించిన సమిష్టిగా గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో సాంబగల్ ఫక్రుద్దీన్ సాహెబ్, ఎక్స్ కౌన్సిలర్ రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ మల్లికార్జున, ఎండి హుస్సేన్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామకృష్ణ, మాజీ సర్పంచ్ కారుమంచి, మదిరే రమేష్, గోవిందప్ప, బసవరాజు, వాల్మీకి రాముడు, వాల్మీకి మల్లేష్, రామకృష్ణ, శ్రీనివాసులు, పకీరప్ప, ఎండి శేక్షావలి, ఎస్వీ శ్రీనివాసులు, ఖాదర్ బాష, బోయ లచ్చప్ప, శేక్షావలి, కార్యకర్తలు పాల్గన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - చిప్పగిరి



మండల కేంద్రమైన చిప్పగిరి నుంచి గుంతకల్లు కు వెళ్ళు రహదారి సమీపంలో వేర్ హౌస్ వెనుక బాగాన గుర్తుతెలియని మగ శవము కనుగొన్నామని ఎస్సై రమేష్ బాబు తెలిపారు. వారి వివరాల మేరకు మతుని వయస్సు దాదాపు 45 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందన్నారు. కోల ముఖము, నీలం రంగు ఫుల్ డ్రాయర్, నీలం కలర్ బనీన్ పై చిట్టి నాడు సిమెంట్ కన్నడ అక్షరా లు, ఆకుపచ్చ కలర్ గల షర్టు, వీపు కుడి వైపున నల్లటి పుట్టమచ్చ, కుడి వైపు కాలర్ బోన్ మీద ఒక నల్లటి పుట్టుమచ్చ ఉన్నాయని, వివరాలు తెలిస్తే 9121101160 నెంబర్‌కు తెలపాలన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుదాం : సిపిఎం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి - ఆస్పరి

పందికొన రిజర్వాయర్ ద్వారా ఆస్పరి మండలానికి నీరు అందించాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చౌరస్తాలో మండల అభివృద్ధికై రెండు రోజుల పాటు జరిగే జీప్ జాత కార్యక్రమాన్ని ఆయన పాల్గొని ప్రారంభిచారు. జొహరపురం, శంకర బండ,చిరుమన్ దొడ్డి,హలిగేర, బినిగేరి,చిగిలి, నగురూరు, తంగరడోన,తురువగల్లు, తొగలగళ్ళు,యాటకల్లు, కల్లపరి, కైరుప్పల గ్రామాల్లో జీప్ జాతా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ వెనపడ్డ జిల్లాకు పదివేల కోట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హంద్రీనీవా రిజర్వాయర్ నుండి 106 చెరువులకు నీరు నింపాలని, వేదవతి ప్రాజెక్టు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికై ఈ నెల 26న ఆదోని నుంచి 30 కర్నూల్ వరకు మహా పాదయాత్ర ప్రారంభం అవుతుందని, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు వీర శేఖర్, హనుమంతు,మండల నాయకులు బాలకృష్ణ, రంగస్వామి,సీనియర్ నాయకులు రామాంజనేయులు,రంగప్ప,మాణిక్యప్ప, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి,పత్తికొండ పార్టీ మండల నాయకులు సురేంద్ర,ఆటో యూనియన్ నాయకులు రామకృష్ణ, మహానంది, బలరాం,తిప్పన్న,ఈరన్న, ప్రకాష్, ఇబ్రహీం పాల్గొన్నారు. **చిప్పగిరి :** జిల్లా సమగ్రాభివృద్ధికై నిరంతరం పోరాడుదాం అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పిఎస్ రాధాకృష్ణ, ఆలూరు సిపిఎం డివిజన్ నాయకులు కేపి నారాయణస్వామి అన్నారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రజలలో చైతన్యం కల్పించేందుకు ఆదివారం చిప్పగిరి మండలంలోని రామదుర్గం గ్రామంలో జీపు జాత ప్రారంభించి, రామదుర్గం, నగ వుర డోనా, నేమకల్లు, సంగాల తదితర గ్రామాలలో జాత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టులపై అలసత్వం చూపిస్తున్నాయన్నారు. జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధిలో అట్టడుగు ఉండిపోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్నాయన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మాటల యుద్ధంతోనే కొనసాగి స్తున్నారన్నారు. జీప్ జాతాలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈనెల 20 వరకు నిర్వహించే జీపు జాతను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణ, గోవర్ధన్, రంజాన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **నందవరం:** తుంగభద్ర నది పక్కనే ఉన్నా తాగునీటి కోసం సహితం ఇంకెన్నాళ్లు ఇబ్బంది పడాల్సి వస్తోందని సిపిఎం జిల్లా నాయకులు యండి ఆనంద్ బాబు, సి. గురుశేఖర్, రంగప్పలు అన్నారు. ప్రజల బాధలను పట్టించుకోని పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పాదయాత్ర ద్వారా గొంతెత్తి నినదించడం తోపాటు సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దాం రండ అని పేర్కొన్నారు. నందవరం మండల అభివృద్ధిని కోరుతూ ముగతి, నందవరం, మాచాపురం, కొట్టాల, ఇబ్రహీంపురం, నది కైరవాడి, చిన్నకొత్తెల్లి, పెద్దకొత్తిలి, సంజీవపురం, నాగులదిన్నె, గురుజాల, రాయచోటి, సోమల గూడూరు, పోణకలదిన్నె, మిట్ట సోమాపురం, గంగవరం, కనకవీడు, పేట గ్రామాలలోని సిపిఎం ఆధ్వర్యంలో జీపు జాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధి కూడళ్ళలో సభలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సిపిఎం నాయకుల, స్వామి దాసు, ఎల్లేష్, బి కరుణాకర్, కనకవీడు రాజు, నాగప్ప, పెద్దయ్య, అశోక్, రాము, కొండయ్య, నాగేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. **ఆదోని :** ఆదోని పట్టణంలో రాకపోకలకు ప్రమాదకరంగా ఉన్న పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి స్థానంలో కొత్త ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, ముక్కన్న, పట్టణ నాయకులు వీరేష్, నాగేంద్ర, నాగరాజు డిమాండ్ చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధి చేపట్టే మహాపాదయాత్రలో భాగంగా పట్టణంలోని క్రాంతి నగర్, న్యూ గాంధీనగర్ లేబర్ కాలనీ, పంజా రా పోలు ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి సైడ్ వాల్స్, పైకప్పు పెచ్చులు కిందపడి గతంలో ఒకరి ప్రాణాలు పోయాయని వారు గుర్తు చేశారు. బ్రిడ్జి నిర్మాణంపై సిపిఎం ఆధ్వర్యంలో గతంలో సంతకాలు సేకరణ చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. చదువుల రామయ్య కాలనీలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఈరన్న, గౌస్, మునెప్ప, రాజు, మనోహర్, నాగరాజు పాల్గన్నారు.



చిప్పగిరి : మాట్లాడుతున్న నాయకులు



నందవరం: జీపు జాతాలో నాయకులు



ఆదోని : మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

తనపై పుకార్లు నమ్మొద్దు

యాదవ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని



ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి తాను అభిమాని అని ఆయన కోసం అన్ని విధాలుగా పనిచేస్తానని, తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు అని యాదవ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సి సంఘం జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు రమేష్ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం ఎమ్మిగనూరులో ఉన్నానని దాంతో పోల్చుకుంటే ఆదోని పరిస్థితి బాగాలేదని చెప్పానన్నారు. వనరులు లేకుండా పోయావని ఎమ్మిగనూరులో పుష్కలంగా సాగునీటిపరులు ఉన్నాయని తుంగభద్ర దిగువ కాలువ పట్టణం నడిబొట్టులో ప్రవహిస్తుం దన్నారు. ఆదోనిలోనూ అలాంటి సాగునీటి వనరులు తీసుకురావాలని కోరానని తెలిపారు. రైతులకు సాగునీటి సదుపాయం ఉంటే పంటలు బాగా పండి రైతులు అభివృద్ధి చెందారని అదేవిధంగా పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తన అభిప్రాయం తెలిపామన్నారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి 2004లో ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తాగునీటి కోసం ఎస్ ఎస్ ట్యాంక్ ను ఏర్పాటు చేయించారని, తన వార్డులో కొంతవరకు అభివృద్ధి జరగలేదని ఈ విషయంపై ఎమ్మెల్యేను తాను నిధులు కోరానని తప్ప వేరే విషయం కాదన్నారు.

గణేకల్ దారిలో బ్రిడ్జీలు నిర్మించాలి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మండలం ఇస్వీ చెరువులో నుండి గణేకల్‌కు వెళ్లే దారిలో మూడు చోట్ల బ్రిడ్జిలు నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి కె లింగన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఇస్వి చెరువులో నుండి కొండల మధ్యలో ఉన్న రోడ్డును రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ ఎరువుల బస్తాలు, పంట చేతికి వచ్చిన సందర్భంలో సరుకులు తీసుకురావాలంటే అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. సమస్య పరిష్కారం కోసం దశలవారీ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గొల్ల చంద్ర, సి నాగేంద్ర, బుడాన్ సాబ్, మాల చిట్టి, దాదా, పీ మాబు సాబ్, మహమ్మద్, గ్రామస్థులు పాల్గొన్నారు.




సమస్యలను పరిశీలించిన నాయకులు

శ్రీ మఠంలో అందుబాలోకి వెండి రథోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం



ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో వెండి రథోత్సవ సేవను మళ్లీ అందుబాటులోకి వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ యస్కే శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీ మఠంలో నూతనంగా తయారు చేసిన వెండి రథానికి పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు సంప్రోక్షణతో విశేష పూజలు నిర్వహించారు. గతంలో ఉన్న వెండి రథం పాతబడి పోవడంతో పీఠాధిపతులు శ్రీ సుభుదేం ద్రతీర్థులు కొత్త రథం తయారీకి శ్రీకారం చుట్టారు. భక్తుల నుంచి వెండిని విరాళాల రూపంలో ఆహ్వానించి నూతన వెండి రథం తయారీకి చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే తయారు చేయబడిన రథాన్ని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు పండితుల వేద మంత్రోశ్చరణ మధ్య మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలతో మంగళ హారతులు ఇచ్చి వెండి రథోత్సవ సేవను అందుబాటులోకి తెచ్చారు.



అమ్మ ఒడి అయోమయం

- నేటికీ ఖాతాల్లో జమ కాని నగదు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అమ్మఒడి లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి 15 రోజులు దాటినా ఖాతాల్లో నగదు జమ కాకపోవడమే దానికి కారణం. దీంతో లబ్ధిదారులైన తల్లులు అమ్మఒడి నగదు కోసం ఎదురుచూస్తున్నారు...

అమ్మఒడి నాలుగో విడత లబ్ధి పంపిణీని గత నెల 28న కురుపాంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. బటన్ నొక్కిన వెంటనే ఖాతాల్లో నగదు జమవుతుందని ప్రభుత్వం చెబుతోంది. అదే రోజు జిల్లా విద్యాశాఖ అధికారులు 1,72,116 మంది ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు చాలామంది తల్లుల ఖాతాల్లో నగదు జమ కాలేదు. వారంతా ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇదిలా ఉండగా అధికారులు స్పష్టంగా అర్హులెందరనేది పేర్లతోసహా వెల్లడించలేదు. అనర్హుల వివరాలను వెల్లడిస్తే.. లోటుపాట్లు సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు చెప్పడం లేదు. దీంతో తాము పథకానికి అర్హత సాధించామో, లేదో తెలియక చాలా మంది సతమతమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలులో భాగంగా



అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధికి అర్హులను ఆర్నెళ్లకోసారి సమీక్షిస్తుంది. తొలి దశలో అనర్హులైనవారు ఆరు నెలల తరువాత అర్హత సాధిస్తే ఆయా పథకాల లబ్ధి అందిస్తున్నారు. అమ్మఒడి విషయంలో మాత్రం ఈ నిబంధన వర్తించట్లేదు. గత మూడు విడతలు పరిశీలిస్తే మొదట జాబితాలో ఉన్నవారికి మాత్రమే లబ్ధి దక్కుతోంది. ఆరు నెలల తరువాత అర్హత నిరూపించుకున్నా డబ్బు అందని పరిస్థితి నెలకొంది. గతేడాది లబ్ధి పొందినవారిలో ఆరంచెల పరిశీలన దాటి ఎందరు అర్హులయ్యారో సంఖ్య మాత్రమే అధికారులు చెప్పారు. వారి వివరాలు మాత్రం ఇవ్వడం లేదు. అర్హులు, అనర్హుల జాబితాల ప్రదర్శనతోపాటు కొత్తగా వచ్చిన దరఖాస్తులపై స్పష్టత ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కొత్తగా అర్హులనుంచి దరఖాస్తులు స్వీకరించడం లేదు. దీంతో తల్లిదండ్రుల్లో గందరగోళం నెలకొంది.

సచివాలయాల్లో కానరాని జాబితా

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వనుంచి లబ్దిదారులకు అందుతున్న ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి అర్హుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నారు. ఈ విడత అమ్మఒడికి సంబంధించిన జాబితా ఇప్పటివరకు ఏ సచివాలయంలోనూ బహిరంగపరచలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు వెళ్లి తమకు అమ్మఒడి అందలేదని, అసలు ఈకేవైసీకి వాలంటీరు రాలేదని ప్రధానోపాధ్యాయులను అడుగుతుంటే అమ్మఒడి లబ్ధిపై తమకు ఏ విధమైన సమాచారం లేదని, సచివాలయాలకు వెళ్లాలని చెబుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. తీరా అక్కడికి వెళ్లిచూస్తే నోటీసు బోర్డుల్లో అర్హుల జాబితా ప్రదర్శించడం లేదు. గతేడాది లబ్ధి పొందితే ఈ ఏడాది కూడా డబ్బులొస్తాయి.. కాస్త ఓపిక పట్టండంటూ సచివాలయ ఉద్యోగులు అంటున్నారని, కనీసం జాబితాలో తమ పిల్లల పేరుందో, లేదో చెప్పడం లేదని తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ప్రజాశక్తితో డిఎంహెచ్ఒ డాక్టర్ ఆర్.వెంకట రమణ ముఖాముఖి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'వర్షాలు ప్రారంభం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజలు వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి. ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. దోమలు వృద్ధి కాకుండా చేసుకోవాలి. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖ తరుపున ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం' అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ ఆర్.వెంకట రమణ తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలపై ఆయన ప్రజాశక్తితో ముఖాముఖీ మాట్లాడారు. ఆయన మాటల్లోనే...

దోమ కాటు ద్వారా ఏఏ వ్యాధులు వస్తాయి..?

డిఎంహెచ్ఒ : దోమ కాటు ద్వారా మలేరియా, డెంగు, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధులు, బోదకాలు వంటి వ్యాధులు వస్తాయి.

మలేరియా లక్షణాలపై వివరించగలరు..?

డిఎంహెచ్ఒ : మలేరియా చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం వస్తుంది. తల నొప్పి, ఒళ్ళు నొప్పులు, వికారం వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి.

మలేరియా వ్యాధి వ్యాప్తి ఎలా జరుగుతుంది..? చికిత్సపై వివరించగలరు..

డిఎంహెచ్ఒ : ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా ప్రజలకు మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ప్లాస్మో డిఎంవైవాక్స్, మలేరియాకు క్లోరోక్విన్, ప్రైమాక్విన్ మాత్రలతో చికిత్స అందిస్తారు. ప్లాస్మోడియం ఫాల్సీ ఫారం మలేరియా యాక్ట్, ప్రైమాక్విన్ మాత్రలతో చికిత్స చేయబడును.

డెంగ్యూ లక్షణాలు ఎలా ఉంటాయి..? ఎలా వ్యాప్తి చెందుతుంది..?

డిఎంహెచ్ఒ : డెంగ్యూ జ్వరంలో 'డెంగ్యూ హెమరేజ్' 'డెంగ్యూ షాక్ సింట్రోమ్' లక్షణాలు ఉంటాయి. డెంగ్యూ హఠాత్తుగా తీవ్రమైన జ్వరంతో మొదలవుతుంది. కండ్లు కదలించలేని పరిస్థితి, ఎముకల్లోను, కండరాల్లో భరించలేని నొప్పి, శరీరంపై పొక్కులు (రాష్) వస్తాయి. వాంతులు, వికారం, రక్తంతో కూడిన మలవిసర్జన ఈ వ్యాధి ప్రమాదకర లక్షణాలుగా చెప్పవచ్చు. వైరస్ వలన కలిగే ఈ వ్యాధి ఆడ ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందుతుంది.

డెంగ్యూ చికిత్స వివరించగలరు..

డిఎంహెచ్ఒ : వైరస్ వలన కలిగే ఈ వ్యాధికి పూర్తి చికిత్స లేదు. లక్షణాలు బట్టి వైద్యునిచే ఉపశమన చర్యలు చేపట్టాలి.

చికున్ గున్యా వ్యాధి ఎలాంటి లక్షణాలు కలిగి ఉంటుంది..? వ్యాప్తి ఎలా చెందుతుంది..?

డిఎంహెచ్ఒ : అకస్మాతుగా వచ్చే తీవ్రమైన జ్వరం, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు చికున్ గున్యా



వ్యాధిలో ప్రధాన లక్షణాలు. వ్యాధి తిరగబెట్టినప్పుడు తీవ్రమైన జ్వరంతో పాటు కీళ్ళ నొప్పులు ఉంటాయి. చిన్న కీళ్ళ దగ్గర నొప్పులు ఎక్కువగా బాధిస్తాయి. ఆడ ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపించే వైరస్ వలన ఈ వ్యాధి వస్తుంది. చికిత్స వైద్యుని సలహా మేరకు చికిత్స పొందాలి.

చికున్ గున్యా నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి..?

డిఎంహెచ్ఒ : వారానికి ఒకసారి డ్రై డేను పాటించి దోమలను నియంత్రిచాలి. నీరు నిలిచి ఉన్న నీటి కుంటల్లో కిరోసిన్ లేదా ఆయిల్ బాల్స్ వేయాలి. రాత్రి నిద్రించు సమయంలో దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలి. ఇంటిలోకి దోమలు రాకుండా కిటికీలకు, తలుపులకు మెస్‌లు బిగించాలి. రాత్రి వేళ మస్కిటో కాయిల్స్, రీఫిల్స్ వాడాలి. వేపాకు పొగ పెట్టడం ద్వారా కూడా దోమలను నియంత్రించవచ్చు. ఎయిర్ కూలర్లు, ఫ్రిజ్‌లు, ఫ్లవర్ వాజ్‌లలో నిలువ ఉన్న నీటిని తరుచూ మార్చుతూ ఉండాలి. ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, నీటి పాత్రలు, నీటి తొట్లు, పశువుల నీటి తొట్లు మొదలగు వాటిపై మూతలు ఉంచాలి. పూల కుండీలు, వాడి పడేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు, కూలర్లు, ప్లాస్టిక్, టీ కప్పులు, గ్లాసులు, కుండ పెంకులు, వాడని పాత రోళ్ళు, సీసాలు మొదలైన వాటిలో నీరు నిల్వ లేకుండా చేయడం ద్వారా దోమ గుడ్లు పెట్టకుండా నివారించవచ్చు. ఇంటిముందు మురికి నీటి కాల్వల్లో నీరు నిలువ ఉండకుండా చేయాలి. అప్పుడే ఈ వ్యాధుల నుండి విముక్తి పొందవచ్చు.



ఉమ్మడి పౌరస్మృతి సమానత్వానికి చేటు

- మహిళా సమస్యలపై ప్రత్యేక కమిషన్ వేయాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి - నంద్యాల

ఉమ్మడి పౌరస్మృతి పేరిట పురుషాధి పత్యాన్ని మహిళలపై రుద్దడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఉమ్మడి పౌరస్మృతి సమానత్వానికి చేటుగా మారబోతుందని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి విమర్శించారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఒ కాలనీలోని టి.నరసింహయ్య భవన్‌లో ఐద్వా జిల్లా కమిటీ జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు టి.నిర్మల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్ పేరుతో పురుషాధిక్యతను పెంచి పోషించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. మహిళలకు సమాన హక్కులు లేకుండా చేసే కుట్ర చేస్తుందన్నారు. కుటుంబ వ్యవస్థలో కూడా మహిళకు రెండవ స్థానంలో ఉంచటం వలన సమాజంలో కూడా రెండవ స్థానంలోనే ఉంటుందని, స్త్రీల శ్రమను పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. ఫలితంగా స్త్రీలు సమాజంలో, కుటుంబాల్లో స్వతంత్ర్యం లేక హింసకు గురవుతున్నారని చెప్పారు. నూటికి 90 శాతం మహిళలు వేధింపులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆడపిల్లలను ఎత్తుకుపోయి సెక్స్ వ్యాపారంలో దించితున్నారని, వీటన్నింటినీ పరిష్కరించుటకు ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలు, వేధింపులు అరికట్టాలని, సమాన హక్కుల వైపు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ నెల 28 నుండి ఆగస్టు 8వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా జాతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా జాత సందర్భంగా ఆగస్టు 5న నంద్యాలలో సభ జరుగుతుందన్నారు. 8న విజయవాడలో జరిగే బహిరంగ సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ పాల్గొంటారని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు పెరిగి పోతున్నాయని అన్నారు. స్వాతంత్ర్యం, రాజ్యాంగం స్త్రీ, పురుషులకు సమాన అవకాశాలు కల్పించాయన్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్ పేరుతో దేశంలో చర్చను తీసుకువచ్చి హిందూ అగ్రవర్ణ అధిపత్యాన్ని అందరిపైనా రుద్దాలని చూస్తుందని విమర్శించారు. సమాన హక్కులు, సమాన చట్టాల సాధన కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పని చేస్తుందన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ లాంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సివిల్ కోడ్ చట్టాలపై మహిళల్లో విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆగస్టు 17న ఢిల్లీలో జరిగే బహిరంగ సభలో బిజెపి మహిళలకు ఏరకంగా హానికరంగా ఉందో వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేమిమ్ బేగ్, జిల్లా సహాయ కార్యదర్శి హైమావతి, జిల్లా నాయకురాలు రంగమ్మ, పట్టణ నాయకురాళ్లు బాను, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం-స్పందన'

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నేడు నంద్యాల కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న రీతిలో 'జగనన్నకు చెబుదాం–స్పందన' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ హాజరు కావాలని, జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యధాతథంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కె.కొత్తూరులో సినీ హీరో మంచు మనోజ్ దంపతులు

- గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని కె.కొత్తూరు గ్రామంలో సినీ హీరో మంచు మనోజ్, మౌనిక రెడ్డి దంపతులు ఆదివారం సందడి చేశారు. గ్రామానికి చెందిన భూమా నర్సిరెడ్డి కుమారుడు డాక్టర్ నరసింహారెడ్డి ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మంచు మనోజ్, మౌనిక దంపతులు, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా కిషోర్ రెడ్డి, భూమా విఖ్యాత్ రెడ్డి, ప్రకాశం జిల్లా గిద్దలూరు ఎమ్మెల్యే అన్న రాంబాబుతో పాటు భూమా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముందుగా వారు గ్రామంలోని రామాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ భూమా నరసింహారెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని భూమా కుటుంబ సభ్యులను, బంధువులను పలకరిస్తూ ఆప్యాయతలు పంచుకున్నారు. సినీ హీరో మంచు మనోజ్, భూమా మౌనిక రెడ్డిని చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారు అభిమానులకు అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గృహ ప్రవేశ వేడుకల్లో మంచు మనోజ్ దంపతులు, అఖిలప్రియ

ప్రభుత్వ పాఠశాల స్థలం కబ్జా

ప్రజాశక్తి - చాగలమర్రి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు స్థలాలను కొనుగోలు చేసి సర్వ శిక్ష అభియాన్ పథకం ద్వారా పాఠశాలల నిర్మిస్తోంది. పాఠశాలల నిర్మాణం అనంతరం మిగిలిన ఖాళీ స్థలాన్ని విద్యార్థులు ఆడుకునేందుకు ఆట స్థలంగా కేటాయిస్తున్నారు. ఈ స్థలాన్ని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేసి ఏకంగా గ్రామ సచివాలయ వార్డు వాలంటీర్‌కు అమ్మిన వైనం పెద్ద వంగలి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు.. 2004లో ఆళ్లగడ్డ శాసనసభ్యులుగా గంగుల ప్రతాపరెడ్డి ఎన్నిక అయిన తర్వాత 2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.8 లక్షల నిధులతో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కోసం అదనపు గదులను నిర్మించింది. ప్రాథమికోన్నత పాఠశాల కోసం అప్పట్లో విద్యాశాఖ అనుమతితో స్థలం కొనుగోలు చేసి తరగతి గదులను నిర్మాణం చేపట్టారు.



పాఠశాల స్థలంలో బండలతో కాంపౌండ్ వాల్ వేసిన దృశ్యం

ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నత పాఠశాలగా మారడంతో గదుల నిర్మాణం విద్యార్థులకు సరిపోకపోవడం వల్ల గ్రామంలోని వేరే ప్రాంతానికి స్కూలును మార్చారు. నిరుపయోగంగా ఉన్న తరగతి గదులను అంగన్వాడీ కేంద్రంగా ఒకటి, ఇప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రంకు ఒక గదిని ఇచ్చారు. మిగిలిన ఖాళీ స్థలంలో రైతు భరోసా కేంద్రంకు అనుసంధానంగా పశువులకు చికిత్స నిమిత్తం పశువుల చికిత్స (బోను)ను ఏర్పాటు చేశారు. అయితే కొందరు వ్యక్తులు ఈ స్థలాన్ని స్కూల్ కోసం ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయించలేదని, మిగిలిన స్థలం తమకు హక్కు ఉందంటూ వేరొకరి విక్రయించారు. ఖాళీ స్థలంను కొనుగోలు చేసిన గ్రామ సచివాలయ వాలంటీర్ స్థలం చుట్టూ నిలువు బండలు పాతి రేకుల షెడ్డు వేశాడు. ప్రభుత్వం పాఠశాలల కోసం అప్పట్లో స్థలం కొనుగోలు చేసిందని, మిగిలిన స్థలం ఎలా కబ్జా చేసి అమ్ముతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కబ్జా చేసిన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు నోరు మెదపకపోవడం కోసం మెరుపు.



దర్శనానికి వెళ్తున్న భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

అహోబిలేషుని సన్నిధిలో భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భూమా జగద్విఖ్యాత్ రెడ్డి అహోబిలం చేరుకోగానే టిడిపి కర్నూలు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అర్చకులు ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వదించి, శాలువా, పూలమాలతో సత్కరించారు. ఆయన వెంట రమణ, వీరభద్రుడు, పగడాల గంగాధర్ తదితరులు ఉన్నారు.

మల్లన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి.శ్యాంసుందర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ముందుగా వీరు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే ఆలయ అధికారులు, వేద పండితులు సంప్రదాయపదంగా స్వాగతం పలికారు. అనంతరం ముందుగా స్వామివారిని, ఆ తర్వాత అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేదపండితులు ఆశీర్వచనం పలికారు. శేష వస్త్రాలను, ప్రసాదాలను, జ్ఞాపికను అధికారులు వారికి అందజేశారు.

జర్నలిస్టుపై దాడి అమానుషం

- సిపిఎం, సిపిఐ, టిడిపి నాయకులు
- దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ నిరసన

ప్రజాశక్తి - బేతంచెర్ల

సమాజానికి ప్రభుత్వాలకు వారధులుగా ఉంటూ ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం అమానుషమని సిపిఎం మండల కార్యదర్శి ఆర్ ఈశ్వరయ్య, సిపిఐ నాయకులు భార్గవ్, టిడిపి మండల కన్వీనర్ గుండం ఎల్ల నాగయ్యలు అన్నారు. శనివారం మహానందిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో వార్త కవరేజ్ కోసం వెళ్ళిన వార్త రిపోర్టర్ మధుపై ఎమ్మెల్యే సమక్షంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, అతని అనుచరులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం స్థానిక పాత బస్టాండ్‌లో జర్నలిస్టుల సంఘం సీనియర్ నాయకులు వెంకటరాముడు అధ్యక్షతన నిరసన చేపట్టారు.



బేతంచర్ల పాత బస్టాండ్‌లో చేపట్టిన నిరసనలో మాట్లాడుతున్న నాయకులు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన కొనసాగుతుందని విమర్శించారు. రాష్ట్రంలోని వైసిపి నాయకులకు జర్నలిస్టులపై దాడి చేయడం పరిపాటిగా అయిందని, నాడు కర్నూలు, మొన్న పత్తికొండ, నిన్న మహానందిలో జర్నలిస్టులపై దాడులు చేయడం దారుణమన్నారు. వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. వార్త రిపోర్టర్ మధుపై దాడి చేసిన వైసీపీ నాయకులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రజాశక్తి వేణుగోపాల్, ఈనాడు లక్ష్మయ్య, సాక్షి భూపాల్ నాయుడు, వార్త వెంకటేష్ గౌడ్, ఆంధ్రజ్యోతి వెంకటరాముడు, సూర్య మధు, ఉత్తేజిత సుబ్బరాయుడు, మనం రాజు, సిపిఎం నాయకులు వైబి వెంకటేశ్వర్లు, వెంకటరమణ, రాజబాబు, నాగరాజు, మసాలా రాముడు, గద్ద గఫూర్, బీఎస్పీ రాముడు, సిపిఐ ఉదయ్ కుమార్, శ్రీకర్, టిడిపి పట్టణ కార్యదర్శి షేక్షావలి చౌదరి, నంద్యాల మధు, మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ ఎస్ సత్య, మాధవస్వామి పాల్గొన్నారు. **.బండి ఆత్మకూర్ :** జర్నలిస్టులపై భౌతిక దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేయడమేనని సిపిఎం సీనియర్ నాయకులు రామచంద్రుడు, మండల కార్యదర్శి రత్నమయ్య, వ్యకాసం మండల కార్యదర్శి డేవిడ్ పేర్కొన్నారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. ఇలాంటి దాడులను ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని కోరారు.

జర్నలిస్ట్‌పై దాడి అమానుషం : ఎపిడబ్ల్యూజెఎఫ్

నంద్యాల రూరల్ : మహానంది వార్త విలేకరి మధుపై జరిగిన దాడి అమానుషమని జర్నలిస్ట్‌లు ముక్త కంఠంతో ఖండించారు. వాస్తవాలు వెలుగులోకి తెస్తే భౌతిక దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. దాడులతో జర్నలిస్ట్‌ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. దాడిని నిరసిస్తూ నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మౌలాలి, నాయకులు నాగవర్ధన్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు జాషువా, సీనియర్ రిపోర్టర్ మధు మాట్లాడారు. విలేఖరి మధుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఇక్బాల్, నాయకులు ప్రకాష్, జర్నలిస్టులు సురేష్, రాజేష్ పాల్గొన్నారు**బనగానపల్లె :** మహానందిలో వార్త విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దయ్య యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, కార్యదర్శి శేషావలి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

పాముకాటుకు యువతి మృతి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని గాలి చెన్నయ్యపాలెంకి చెందిన యువతి మణి (18) పాముకాటుకు గురై ఆదివారం మృతి చెందింది. వివరాలు.. గాలి చెన్నయ్యపాలెంకి చెందిన ఇస్కాల జయన్న, ఇస్కాల జయమ్మల కుమార్తె మణి ఐదు రోజుల క్రితం రాత్రి ఇంటిలో నిద్రస్తుండగా పాము కాటు వేసింది. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం కర్నూల్ సర్వజన ఆస్పత్రికి తీసుకువెళ్లగా అక్కడ కోలుకోలేక మృతి చెందింది. కూతురు మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగారు.



పౌష్టికాహారాన్ని అందిస్తున్న జాన ప్రభాకర్

రొట్టె, పప్పు, గుడ్డు మంచి పౌష్టికాహారం

ప్రజాశక్తి - డోన్

రొట్టె, పప్పు, గుడ్డు తీసుకోవడం వల్ల మంచి పౌష్టికాహారం లభిస్తుందని ప్రార్థన సమయం నిర్వాహకులు జాన.ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని డోన్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగులకు రొట్టె, పప్పు, గుడ్డు బొంబాయి ప్రాంతానికి చెందిన అబేద్నగో ఆర్థిక సహాయంతో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఈ పౌష్టికాహారం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దాతల సహకారంతో ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొనారు.

కాంగ్రెస్‌తోనే దేశ అభివృద్ధి

- పాణ్యం నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగమధు యాదవ్

ప్రజాశక్తి - గడివేముల

దేశ ప్రగతి, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమనిఆ పార్టీ పాణ్యం నియోజకవర్గ ఇంచార్జ్ నాగ మధు యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర దేశవ్యాప్తంగా చేసిన సందర్భంగా దేశ ప్రజలు ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేసి, గెలుపు కోసం పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవి కిరణ్, పాణ్యం కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు సుబ్బయ్య, నాయకులు రహమాన్ భాష, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న

నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - పగిడ్యాల : మండలంలోని బీరవోలు గ్రామ సమీపాన కెసి కెనాల్‌పై నూతన బ్రిడ్జి నిర్మాణానికి సర్పంచి పెరుమాళ్ళ శేషన్న, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. కేసీ కెనాల్‌పై ఉన్న పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన బ్రిడ్జిని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో బీరవోలు బ్రిడ్జి, పాత ముచ్చుమర్రి గ్రామాల కేసి కెనాల్‌పై బ్రిడ్జిలు ముగించేందుకు ఒక్కొక్కటి రూ.1.50 కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నేడు సంజామలకు ఎమ్మెల్యే రాక

ప్రజాశక్తి - సంజామల : బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నేడు సోమవారం సంజామలకు వస్తున్నట్లు కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమ, మంగళవారం సంజామలలో ఎమ్మెల్యే పర్యటిస్తారని చెప్పారు. వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, వాలంటీర్లు, గృహ సారధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సొంత పార్టీలోనే దళిత ఎమ్మెల్యేకు అవమానం : వైసిపి

ప్రజాశక్తి - కొత్తపల్లి : నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ దళితుడనే కారణంతో సొంత పార్టీ నేతలే అవమానాలకు గురి చేస్తున్నారని వైసిపి పార్టీ నందికుంట ఎస్సీ సెల్ నాయకుడు జక్కరయ్య తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ శనివారం నందికొట్కూర్, పగిడాలలో మంత్రి రోజా పర్యటన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేను పిలవకుండా, దళితుడన్న నెపంతో వివక్షత చూపడం సరైంది కాదన్నారు. మంత్రి రోజా గతంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నగరి నియోజకవర్గంలో ప్రోటోకాల్ పాటించకుండా అవమానాలకు గురి చేశారని ప్రివిలేజెస్ కమిటీకి పిర్యాదు చేసిన కన్నీటి పర్యంతమయ్యారని, నేడు మంత్రి అయ్యాక ఒక దళిత ఎమ్మెల్యేను అలాగే అవమానాలకు గురి చెయ్యడం ఎంత వరకు సమంజసమని మండిపడ్డారు. నందికొట్కూరు నియోజకవర్గంలో అగ్రవర్ణ నాయకులు ఎమ్మెల్యే ఆర్థర్ ప్రజాసేవ చూసి ఓర్వలేకే నాడు మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పర్యటనలో, నేడు మంత్రి రోజా పర్యటనకు పిలవకుండా, ఎక్కడ కూడా ఫోటో లేకుండా అవమానించారని అన్నారు. కనీసం నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి కూడా ఎమ్మెల్యేను పిలవాలని జ్ఞాపకం రాకపోవడం బాధాకరమన్నారు. దళితుల పట్ల, దళిత ప్రజాప్రతినిధుల పట్ల ఇలాగే దుర్మార్గంగా వ్యవహరిస్తే రాబోయే ఎన్నికల్లో దళితులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బాలు, స్వాములు, మారెన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

కంకర వేశారు.. నిర్మాణం మరిచారు..

- ఆగిపోయిన బిటి రోడ్డు నిర్మాణం
- బుద్ధనగర్‌కు వెళ్లాలంటే వాహనదారులకు నరకమే.. - ఇబ్బందుల్లో గ్రామస్తులు


కంకర వేసి వదిలేసిన దృశ్యం

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలంలోని మద్దూరుకి వెళ్లే ప్రధాన రహదారి నుండి బుద్ధనగర్‌కు బిటి రోడ్డు నిర్మాణం భూమి పూజకే పరిమితం అయింది. బిటి రోడ్డు నిర్మాణానికి కంకర పరచి కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేశారు. బుద్ధనగర్ గ్రామస్తులు, ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణం చేసేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మద్దూరు ప్రధాన రహదారి నుండి బుద్ధనగర్ వరకు 0.975 కిలోమీటర్‌కు రూ. 91.45 లక్షలు మంజూరు అయ్యాయి. బిటి రోడ్డు పనులకు దాదాపు రెండు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే ఆర్థర్ చేతుల మీదుగా కాంట్రాక్టర్ భూమి పూజ నిర్వహించారు. పనులు వేగవంతంగా చేయాలని కంకర పరిచారు. అయితే బీటీ రోడ్డు నిర్మాణం చేయకుండా మధ్యలో వదిలేసి వెళ్లిపోయారు. దీంతో గ్రామానికి వెళ్లే ద్విచక్ర వాహనదారులు కంకర రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది ప్రయాణికులు కింద పడి గాయాలబారిన పడుతున్నారు. బిటి రోడ్డు నిర్మాణం ఆగిపోవడంపై కూడా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి



మిట్టకందాల గ్రామం నుండి జంగాల కొట్టాల మీదుగా బుద్ధనగర్ వరకు తారు రోడ్డు నిర్మించాలని ప్రభుత్వం రూ. 91 లక్షలు నిధులు కేటాయించింది. అయితే ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమో, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమో కానీ రెండు సంవత్సరాల క్రితం కంకర పరిచి అలాగే వదిలేశారు. తారు వేయడం మరిచి పోయారు. బుద్ధనగర్ నడి గ్రామంలో కంకర వదిలినందున ప్రజలు, పిల్లలు, విద్యార్థులు, ఎద్దుల బండ్లు, టూ వీలర్స్‌పై వెళ్లేవారు రెండు ఏళ్ల నుండి నరకయాతన అనుభవిస్తున్నారు. తక్షణమే రోడ్డు నిర్మించాలి. లేనిపక్షంలో ఆందోళన చేపడుతాం.

- ఎల్.స్వాములు, బిఎస్‌పి నందికొట్కూర్ ఇన్చార్జి.


ఉత్సవంలో పాల్గొన్న ఇరిగెల సోదరులు

బోనాల ఉత్సవంలో ఇరిగెల సోదరులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఉయ్యాలవాడ మండలం కొండుపల్లి గ్రామంలో ఆదివారం గంగా భవాని నాగదేవత అమ్మవారి దేవాలయ ప్రతిష్ట 41వ రోజులైన సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి జాతర నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు, ఇరిగెల సోదరులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల విశ్వనాథరెడ్డి, ఇరిగెల ప్రతాపరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ కొండపల్లి గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అలాగే గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం సంపూర్ణంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగెల అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ధరలను నియంత్రించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

నేడు పాలక ప్రభుత్వ విధానాల వలన టమోటా మాత్రమే కాక మిర్చితో సహా అన్ని రకాల కూరగాయలు, నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని, వీటన్నింటినీ దేశవ్యాప్తంగా నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసురత్నం డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ ఏ. ధనుంజయ మీటింగ్ హాల్‌లో సిపిఎం డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ధరల స్థిరీకరణ నిధులు విడుదల చేసి రాష్ట్రాలకు అందించాలన్నారు. భారీగా పెరుగుతున్న టమోటా ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగిందని చెబుతున్నా పేద మధ్య తరగతి ప్రజానీకానికి, కార్మిక వర్గానికి పూర్తిస్థాయిలో ఉపశమనం కలిగించలేదని విమర్శించారు. ఇప్పటికైనా కూరగాయలు, నిత్యవసర సరుకుల ధరలను కేంద్రం నియంత్రించాలని డిమాండ్ చేశారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు మంజుల, ఏ.రణధీర్, డి.స్వామన్న, నరసింహ నాయక్, టి.వెంకటేశ్వరరావు, ఎన్.స్వాములు, డి. రామ్ నాయక్, ఏ.సురేంద్ర, మాబాష, జి.నాగేశ్వరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వి.యేసురత్నం

బిసి రాజారెడ్డిలో గొప్ప కవి దాగున్నాడు

- లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య

ప్రజాశక్తి - బనగానపల్లె

సాదా సీదాగా కనిపించే మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిలో గొప్ప కవి దాగున్నాడని లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బిసి రాజారెడ్డి రచించిన 'నాన్న నన్ను క్షమించు' పుస్తకాన్ని విద్యావేత్తలు, విశ్రాంత ఉద్యోగులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రచయిత బిసి రాజారెడ్డితో పాటు ప్రముఖ వ్యాఖ్యాత ఎస్ఎండి.ఇనాయతుల్లా, కర్నూలు లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య, ప్రముఖ గజల్ గాయకుడు మహమ్మద్ మియా, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పక్కిరా రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రచయిత బిసి రాజారెడ్డి మాట్లాడుతూ 'నాన్న నన్ను క్షమించు' పుస్తకం రాయడానికి ప్రధాన కారణం నానాటికి నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రుల వ్యథలేనన్నారు. అష్టకష్టాలకు ఓర్చి ఎంతో ప్రేమగా పెంచి పోషించిన బిడ్డలు నేడు తల్లిదండ్రులను విస్మరించి వారి ఆలనాపాలన చూసుకోకపోవడం, వారు పడుతున్న వ్యథలే ఈ పుస్తక రచనకు కారణమన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో పసితనం, యవ్వనం, వృద్ధాప్యం సహజమన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులు కోరుకునేది ఒక ముద్ద అన్నం, అనారోగ్య సమయంలో వైద్య సేవలు మాత్రమే అన్నారు. నేటి ఆధునిక యుగంలో నానాటికి తల్లిదండ్రులపై ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కరువవుతుండడం బాధించదగ్గ విషయమన్నారు. సమాజంలోని సంఘటనలు చూసి నా మనసు చలించి భావ రూపంలో పుస్తకాలను రచించినట్లు తెలిపారు. తనకు ఫోటోగ్రఫీ, ప్రకృతి, పుస్తక రచనపై ఎంతో ఆసక్తి ఉందన్నారు. త్వరలో రేనాటి సూర్యచంద్రుల్లో ఒకరైన తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిపై ప్రత్యేకంగా గీతం ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. మహమ్మద్ మియా మాట్లాడుతూ సంగీత సాహిత్య రంగాలను గుర్తించి ఎల్లవేళలా వాటిని ప్రోత్సహిస్తూ కళాకారులను గౌరవిస్తున్న బిసి కుటుంబం అంటే తనకు ప్రత్యేక అభిమానం అన్నారు. పత్తి ఓబులయ్య మాట్లాడుతూ మొదట జీవనయానం పేరుతో రచించిన పుస్తకాన్ని చదివి బిసి రాజారెడ్డిలోని కవిని గుర్తించానని చెప్పారు. రాజకీయ కుటుంబంలో రాజకీయం తప్ప మరొకటి ఉండదని, సంగీతం, సాహిత్యం కళాకారులను ప్రోత్సహించే గొప్ప కుటుంబం బిసి రాజారెడ్డి కుటుంబమని తెలిపారు. ఎస్ఎండి ఇనాయతుల్లా మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో సంగీత సాహిత్య కళాకారులను ప్రోత్సహిస్తూ ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టిన గొప్ప వ్యక్తి బిసి రాజారెడ్డి అని కొనియాడారు. నాన్న నన్ను క్షమించు పుస్తకం నేటి బిడ్డలకు కనువిప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు నాయక్, శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి , రామసుబ్బయ్య, వెంకట్రాంరెడ్డి, వెంకటరెడ్డి, ఇస్మాయిల్, టిడిపి నాయకులు టంగుటూరి శ్రీనయ్య, జ్యోతిస్కులు వెంకట్రాముడు, తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీసీ రాజారెడ్డి, విద్యావేత్తలు

మిషన్ రాయలసీమ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - డోన్

టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తలపెట్టిన మిషన్ రాయలసీమ పోస్టర్లను రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మరి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమ్మరి సుధాకర్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, సీమను అభివృద్ధి బాట పట్టించేందుకు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చిన మిషన్ రాయలసీమ గురించి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు తమ్మినేని రాజశేఖర్ నాయుడు, నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి వంశీ, మండల అధ్యక్షులు కోనేటి కాసి, ఉపాధ్యక్షులు సాగర్, పట్టణ ప్రదాన కార్యదర్శి కేబుల్ కిరణ్, కార్యదర్శులు యర్రిస్వామి గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, తిమ్మాపురం సుధాకర్, గుండాల జగన్, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.



మిషన్ రాయలసీమ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి


బైకులపై నీటిని తెచ్చుకుంటున్న శివవరం ప్రజలు

శివవరంలో నీటి ఎద్దడి

- 15 రోజులుగా అవస్థలు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలం శివవరం గ్రామంలో ప్రజలు తాగునీటి అలమటిస్తున్నారు. గత 15 రోజుల నుండి గ్రామంలోని ఫిల్టర్ వాటర్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు మోటర్లు కాలిపోయి పని చేయకపోవడంతో కొళాయిల్లో నీరు రాక ప్రజలు అవస్థలు పడుతున్నారు. తాగటానికి నీరు దొరకకపోవటంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి బైకులపై, ఎద్దుల బండ్లపై బిందెలతో నీళ్లను తెచ్చుకుంటున్న పరిస్థితి నెలకొంది. తాగునీటి సమస్యపై అధికారులకు విషయం తెలిపినా ఏమాత్రం పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రజలకు, పశువులకు నీరు దొరకక తల్లడిల్లుపోతున్నామని రైతులు, మహిళలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని రైతులు, ప్రజలు, మహిళలు కోరుతున్నారు.

అమ్మవారికి ఆషాడమాసం సారె సమర్పణ

ప్రజాశక్తి - మహానంది

మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన బాలాజి సేవాకమిటీ సభ్యులు దాదాపు 500 మందికి పైగా ఆషాఢ మాస సారెను ఆదివారం సమర్పించారు. మంగళవాయిద్యాలు, కోలాటాలతో గ్రామోత్సవంగా వచ్చిన వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఆహ్వానం పలికారు. కామేశ్వరి మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, వడిబియ్యం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలాజీ సేవా కమిటీ రాయలసీమ అధ్యక్షుడు వేమా ధనుంజయ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షురాలు అమరావతి, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు సుహాసిని, 8 జిల్లాల మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్యులకు జీతాలు సకాలంలో చెల్లించాలి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

సుండిపెంట ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని ఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సుండిపెంట, శ్రీశైలం, లింగాల గట్టు ఇతర చెంచు గూడెంల నుంచి శ్రీశైల పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికులు సుండిపెంటలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వస్తుంటరని తెలిపారు. కాలనీలో దాదాపు 35 వేలకు పైగా జనాభా ఉందని, ఆసుపత్రిలో ఎక్స్‌రే ప్లాంట్, ఇసి మిషన్ ఉన్నప్పటికీ అది పని చేయట్లేదని అన్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం కొంత మంది డాక్టర్లను నియమించినప్పటికీ వారికి గత అక్టోబర్ నుంచి జీతాలు రావడం లేదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలంటే డాక్టర్లకు, సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, బెన్‌హర్, మల్లికార్జున, వలి, గోపాల్ నాయక్, వేంకటేశ్వర్లు, పిడిఎస్‌యు మండల అధ్యక్షుడు జ్ఞాన దేశీగన్, కార్యదర్శి వేణు పాల్గొన్నారు.

బాల్యంపై బ్యాగుల భారం

- చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

ప్రజాశక్తి - చాగలమర్రి

విద్యార్థుల బ్యాగులు చూస్తే పెద్దలకే భయం వేస్తుంది. ప్రతిరోజు బరువైన స్కూల్ బ్యాగులతో బడులకు వెళ్లే విద్యార్థులను చూస్తున్నాం. అవసరం ఉన్నా లేకపోయినా వేలాది రూపాయలు వెచ్చించి కిలోల కొద్ది బరువులను విద్యార్థుల వీపునకు తగిలిస్తున్నారు. పాఠశాల యాజమాన్యాలు వారి స్వార్థం కోసం టెక్స్ట్ పుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు వర్క్ బుక్స్ పేరుతో పిల్లలపై పుస్తకాల భారం మోపుతున్నారు. తద్వారా చిన్నారులు విద్యార్థి దశ నుంచే నడుము నొప్పి ,కండరాల బలహీనత, మెడ, భుజాల నొప్పితో బాధపడుతున్నారు. బడి నుంచి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి అలసటతో నీరస పడిపోతున్నారు. 7 సంవత్సరాల నుంచి 13 ఏళ్ల లోపు వయసు గల 2500 మంది విద్యార్థులపై అస్ట్రో చాం అనే సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ నిజం వెలుగు చూసింది. ముందు వెన్ను నొప్పితో ప్రారంభమై ఆ తరువాత గూనిగా మారుతుందని ఆ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది.



పుస్తకాల బరువుతో వెళుతున్న విద్యార్థులు

చాగలమర్రి మండలంలో దాదాపు 66 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సుమారు 9666 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పిల్లలు వయసుకు మించి పుస్తకాల బరువును మోయకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ యస్ పాల్ కమిటీని నియమించింది. ఆ కమిటీ పిల్లల సామర్థ్యానికి మించి బరువులు మోయకూడదనే నివేదిక ఇచ్చింది. దీనిపై కేంద్రం చట్టం తీసుకొచ్చింది. పిల్లల బరువులో 10 శాతం బరువు ఉన్న పుస్తకాల కంటే ఎక్కువ మోయకూడదని ఆదేశించింది. కానీ పాఠశాలలో అవేవీ పట్టించుకోవడం లేదు. 10 శాతం బరువు కన్నా ఎక్కువ బరువును మోస్తే పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది. దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అమలుకు నోచుకోని నో బ్యాక్ డే

రాష్ట్ర ప్రభుత్వం 2019 విద్యా సంవత్సరం నుంచి ఒక నూతన పథకానికి శ్రీకారం చుట్టినా అది అమలుకు నోచుకోలేదు. ప్రతినెల 1వ, 3వ శనివారం నో బ్యాగ్ డే పద్ధతిని అమలు చేయాలని ఆదేశించినప్పటికీ అది ఎక్కడా అమలుకు నోచుకున్న దాఖలాలు లేవు. చట్టం తీసుకొచ్చిన మొదటి నుంచి ఏ పాఠశాల నిర్వాహకులు అమలు చేయలేదు.

పిల్లల ఆరోగ్యంపై ప్రభావం



చిన్న వయసు పిల్లలు ఎక్కువ బరువు మోస్తే శరీరాకృతి దెబ్బతినే అవకాశం ఉంది. భుజాలు, మెడ, నడుము భాగాల్లో నొప్పి కలుగుతుంది. నీరసంగా అనిపిస్తుంది. విసుగు, తలనొప్పి లాంటి సమస్యలు ఎదురవుతాయి. పిల్లలకు పుస్తకాలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించేలా విద్యాబోధన ఉండాలి. ఈ విషయంలో పాఠశాలల యాజమాన్యాలు, అధికారులు చొరవ చూపించాల్సిన అవసరం ఉంది.

- ఇమ్రాన్ మండల వైద్యాధికారి.


స్వాధీనం చేసుకున్న ఇనుప కంచె

ఫారెస్ట్ ఇనుపకంచె చోరీకి యత్నం

- దొంగల ఆనవాళ్ల కోసం డాగ్ స్కార్డుతో గాలింపు
- పాములపాడు పోలీస్ స్టేషన్లో ఫారెస్ట్ అధికారులు ఫిర్యాదు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామ సమీపంలోని రైతుల అభ్యర్థన మేరకు పంటలు అడవి జంతువుల నుండి నాశనం కాకుండా పారెస్టు అధికారులు ఏర్పాటు చేసిన ఇనుప కంచెను దొంగలు చోరీ చేసేందుకు శనివారం రాత్రి యత్నించారు. ఇనుప కంచెను దొంగలించేందుకు దాదాపు 35 మీటర్ల పొడవున నట్టు బోటాలు తీసి చుట్టుకొని వాహనంలో దొంగిలించేందుకు ప్రయత్నం చేశారు. అటుపక్క పొలానికి రాత్రిపూట కావలికి వచ్చిన రైతులు లైట్లు వేయడంతో దొంగలు ఇనుప కంచ వైర్ కట్టను వదిలేసి పారిపోయారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు ఆదివారం ఉదయం అక్కడికి చేరుకుని పరిశీలించారు. డాగ్ స్కార్డుతో దొంగల ఆనవాళ్లు కనుక్కునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం మీడియాతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుజాత మాట్లాడుతూ గత సంవత్సరం అడవికి కంచెను వేశామని, గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించేందుకు ప్రయత్నించగా అటువైపు రైతులు ఉండడంతో వదిలిపెట్టి పోయారన్నారు. ఈ విషయంపై పాములపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, డాగ్ స్క్వాడ్ టిఎంఎఫ్ఎస్ఓ. జయరాజు, ఎఫ్‌బిఒ ఎస్ఎస్ పురా పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

- చైర్మన్ సప్తశైల సుమిత్ర రాజేష్

ప్రజాశక్తి - డోన్

ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడాలని ఇన్నర్ వీల్ క్లబ్ ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల జిల్లా చైర్మన్ సప్తశైల సుమిత్ర రాజేష్ కోరారు. కర్నూల్ నగరంలోని మౌర్య ఇన్ హెూటల్లో గత రెండు రోజులుగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణం పరిరక్షణ అంశంపై జరిగిన సెమినార్ ఆదివారం ముగిసింది. పర్యావరణ పరిరక్షణపై చేపట్టాల్సిన చర్యల గురించి బెంగళూరుకు చెందిన ప్రముఖ సంఘ సంస్కర్త వాణిమూర్తి, ఇన్నర్‌వీల్ క్లబ్ నేషనల్ చైర్మన్ ప్రీతి గుగ్నానిలు ప్రసంగించారు. అనంతరం సప్తశైల సుమిత్ర రాజేష్‌తో క్లబ్ నేషనల్ చైర్మన్ ప్రీతి గుగ్నాని ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల జిల్లా చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సప్తశైల సుమిత్ర రాజేష్ మాట్లాడారు. పర్యావరణానికి ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను కూలంకుశంగా వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు విద్యాభివృద్ధి పట్ల ఆసక్తిని కనబరిచేలా కార్యక్రమాలు చేపట్టి తమవంతు సహకారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంపై అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం డోన్ ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుమిత్ర రాజేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల జిల్లా చైర్మన్ సప్తశైల సుమిత్ర రాజేష్

మొక్కలు నాటి సంరక్షించాలి : వైసిపి

ప్రజాశక్తి - బనగానపల్లె : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సరంక్షించి పర్యావరణాన్ని కాపాడాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండంశేషి రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పలుకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ హాస్పిటల్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆధ్వర్యంలో గో గ్రీన్ సోషల్ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా వారు 200 మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మొక్కలు రాబోయే కాలంలో భావితరాల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆపరేషన్ మేనేజర్ హరి రెడ్డి, శాంతిప్రియ, బనగానపల్లె, బేతంచెర్ల, నంద్యాల బ్రాంచ్ మేనేజర్లు శివరామకృష్ణ, క్లస్టర్ మేనేజర్ శివ ప్రకాష్ ,అగ్రికల్చర్ ఆర్ఎం శరత్ కుమార్ రెడ్డి, పలుకూరు యూనియన్ బ్యాంక్ క్యాషియర్ మధు, నాగేంద్ర, వైస్ సర్పంచ్ కే శివకృష్ణ, సీనియర్ నాయకులు వల్లెపు రాముడు, సచివాలయ కన్వీనర్ వడ్డే వెంకటేష్, జాను, టిపి ప్రసాద్, శివయ్య, స్కూల్ చైర్మన్ శివ రాముడు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి

రైతాంగ సమస్యలపై పోరాటం

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి - పాణ్యం

దేశవ్యాప్తంగా రైతాంగం తమ హక్కుల కోసం పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, అందుకోసం ప్రతి గ్రామంలో రైతులు సంఘటితం కావాలని, రైతు సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, జిల్లా నాయకులు సురేష్ తెలిపారు. ఆదివారం పాణ్యం మండలం నెరవాడ గ్రామంలో ఎపి రైతు సంఘం సమావేశం నాయకులు కాశీం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రోజురోజుకు వ్యవసాయ సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, అంతంతమాత్రమే వస్తున్న పంటల దిగుబడితో, అమలు గాని ప్రభుత్వ మద్దతు ధరలతో, నకిలీ విత్తనాలు, ఎరువులు, అకాల మరియు అధిక వర్షాలతో, కరువు వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతాంగం చేసిన అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కసారైనా రైతులకు ఇచ్చిన పంట రుణాలన్నింటినీ రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేయాలని, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వాలే సరఫరా చేయాలని, మద్దతు ధరతో ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలని, అవసరమైన పంట రుణాల మొత్తాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే మంజూరు చేయాలని, సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణ పరిమితులను పెంచాలన్నారు. పంటల బీమా అమలులో లోపాలు లేకుండా చేయడం ద్వారా రైతాంగానికి కొంతైనా మేలు జరుగుతుం దన్నారు. వీటి సాధన కోసం ఎపి రైతు సంఘం రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా రైతాంగాన్ని సమీకరించి దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం రైతు సంఘం నెరవాడ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా కాశీం, అధ్యక్షులుగా వి.మహేశ్వర్ రెడ్డి, కార్యదర్శిగా సి.నాగ సురేష్, ఉపాధ్యక్షుడిగా ఎం.నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎం.ప్రసాద్ రెడ్డితో పాటు 13 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.


నెరవాడ గ్రామ కమిటీతో నాయకులు